# హైజంప్ చేయడానికి తేలికగా అవ్వండి .......... 28-5-70

ఇది ఏ సమర్పణ? సమర్పణ సమారోహం కాదు కదా. ఈ సమారోహం యొక్క పేరు ఏమిటి? ఇది వీరి జీవితాలను నిర్ణయం చేసుకునే సమారోహం. నిర్ణయం చేసుకోలేదు, చేసుకోవాలి. ఇప్పుడు ఎగ్రిమెంట్ చేసుకోవలసి ఉంటుంది ఆ తర్వాత నిశ్చితార్థం. ఆ తర్వాత సంపూర్ణం అయ్యే సమారోహం జరుగుతుంది. ఇప్పుడు మొదట స్థితిలోకి వచ్చారు. ఇప్పుడు ఎగ్రిమెంట్ చేసుకోవాలి. అందువలనే అందరు వచ్చారు కదా! జీవితాన్ని నిర్ణయం చేసుకోవటానికి వచ్చారా లేక లేదా? బాప్‌దాదా కూడా ప్రతి ఒక్కరి ధైర్యం చూస్తున్నారు. 1. ఎప్పుడైనా ఏదైనా విషయంలో సాహసం చేస్తే ఆ సాహసంతో పాటు ఇంకా కొన్ని చేయవలసి ఉంటుంది. అనేక విషయాలను ఎదుర్కోవలసి ఉంటుంది. ధైర్యం పెట్టుకున్నారు అప్పుడు మాయ కూడా ఎదుర్కోవటం ప్రారంభిస్తుంది. అందువలన వాటిని ఎదుర్కొనేటందుకు కూడా ధైర్యం ముందు నుండే మీలో పెట్టుకోవాలి. వీరందరూ కూడా ఎదుర్కోడానికి తయారుగా ఉన్నారు. పరీక్ష ఏ రూపంలో వచ్చినా కానీ హైజంప్ చేసే అభ్యాసం ఉంటే ఏ పరీక్షనైనా దాటేయగలరు. కనుక ఈ గ్రూప్ హైజంప్ చేసే గ్రూప్. మేము హైజంప్ చేసేవారము అని ఎవరైతే భావిస్తున్నారో వారు చేయి ఎత్తండి. వీరందరు ధైర్యం పెట్టుకోవటంలో మొదటినెంబర్. హైజంప్ అని దేనిని అంటారో వీరికి చెప్పాలి. హైజంప్ చేసేవారి మొదటి లక్షణం ఏమిటి? వారు లోపల, బయట తేలికగా అనుభవం చేసుకుంటారు. 1. లోపల తమ స్థితిలో తేలికతనం 2.బాహ్యతేలికతనం. బాహ్యంగా అందరి సంబంధంలోకి రావలసి ఉంటుంది. ఇలా పరస్పర సంబంధంలోకి వస్తూ కూడా లోపల, బయట కూడా తేలికతనం ఉంటుంది. తేలికతనం ఉన్నప్పుడే హైజంప్ చేయగలరు. ఈ గ్రూప్ ఎక్కడికి వెళ్ళినా వారితో కలిసిపోయేంత తేలికగా అవ్వాలి. ఇంత ధైర్యం ఉందా? ఇంతమంది కుమారీలు సమర్పణ అయిపోతే ఏమౌతుంది? ఈ భట్టీ నుండి ఎలా తయారై వెళ్ళాలంటే ఎవరు ఎలా ఉన్నా, ఎక్కడ ఎటువంటి పరిస్థితినైనా వాటన్నింటినీ ఎదుర్కోవాలి. సమస్యలని తొలగించేవారిగా అయ్యి వెళ్ళాలి. కానీ స్వయం సమస్యగా కాకూడదు. కొందరు సమస్యలని తొలగించేవారిగా ఉంటారు, కొందరు స్వయమే సమస్యగా అవుతారు. కనుక స్వయం సమస్యగా కాకూడదు, సమస్యను తొలగించేవారిగా అవ్వాలి. ఆ తర్వాత బాప్‌దాదా ఈ గ్రూప్‌కి ఏ పేరు పెడతారు? కర్మ చేసే ముందు పేరు పెట్టడం ఎందుకంటే ఎటువంటి పేరుయో అటువంటి కర్మ చేసి చూపిస్తారని. ఆశా సితారలు కదా! పెద్దవారు పెద్దవారే కానీ చిన్న పిల్లలు భగవంతునితో సమానం అని అంటారు కదా! అలాగే ఈ గ్రూప్ కూడా అతి గారాభమైనవారు. ఆశావంతులు. ధైర్యం కారణంగానే బాప్‌దాదా ఈ గ్రూప్‌కి వీరులగ్రూప్ అని పేరు పెడుతున్నారు. ఎటువంటి పేరుయో ఆవిధంగానే సదా ప్రతీ కార్యం వీరులుగా చేయాలి. ఎప్పుడూ పిరికివారిగా కాకూడదు, బలహీనత ఉండకూడదు. కాళికాదేవి పూజ చూసారు కదా! కాళీదళం అంటారు కదా! అలాగే ఈ మొత్తం గ్రూప్ కాళికాదళంగా అవ్వాలి. ఒకొక్కరు కాళీ రూపంగా అయినప్పుడే సమస్యలని ఎదుర్కోగలరు. 2. విశేషంగా కుమారీలు శీతలంగా కాకూడదు. కాళికగా అవ్వాలి. శీతలత కూడా ఏ రూపంలో ఉండాలో తెలుసు కదా! సేవలో, కర్తవ్యంలో ఉన్నప్పుడు కాళీరూపంగా ఉండాలి. కాళికారూపంగా ఉంటే ఎప్పుడు ఎవరికీ బలి అవ్వరు. కానీ అనేకులని మీపై బలి చేసుకోగలరు. ఎవరికీ మీరు బలి కాకూడదు వారిని మీకు

Created by Universal Document Converter

అంటే మీరు ఎవరికి బలి అయ్యారో వారికే అందరినీ బలి చేయాలి. ఇలా కాళికగా అయితే అనేక సమస్యలని పరిష్కరించగలరు. చాలా కఠినరూపం కావాలి. మాయ యొక్క ఏ విఘ్నం మీ ఎదురుగా రావడానికి సాహసించకూడదు. కుమారీలు కాళీరూపం అయినప్పుడు సేవలో సఫలత వస్తుంది. వీరందరికీ కాళికా స్థితి యొక్క లక్షణాలను చెప్పండి. సదా ఏకీరస్థితి ఉండాలి మరియు విఘ్నాలని కూడా తొలగించుకోవాలి. దీని కొరకు సదా రెండు విషయాలను మీ ఎదురుగా ఉంచుకోవాలి. ఎలా అయితే ఒక కంటిలో ముక్తి, రెండవకంటిలో జీవన్ముక్తి ఉంచు కుంటున్నారో అలాగే ఒకవైపు వినాశనం యొక్క నగాధా ఎదురుగా ఉంచుకోండి. రెండవవైపు మీ రాజ్య దృశ్యాలు ఎదురుగా ఉంచుకోండి. రెండింటినీ కలిపి బుద్ధిలో ఉంచుకోండి. వినాశనం మరియు స్థాపన. నగాధా మరియు దృశ్యాలు (నజారే). అప్పుడు ఏ విఘ్నాన్నైనా సహజంగా దాటగలరు. ఏ గ్రూప్ చేయని కార్యాన్ని ఈ గ్రూప్ చేసి చూపించాలి. అద్భుతం చేసి చూపించాలి. సదా ఒకరికొకరు స్నేహి మరియు సహయోగి అయ్యి నడిస్తే సఫలతా సితార మీ అందరి మస్తకంలో మెరుస్తూ కనిపిస్తుంది. ఎక్కడా కూడా స్నేహం మరియు సహయోగంలో లోపం ఉండకూడదు. స్నేహం మరియు సహయోగం రెండూ కలిసినప్పుడు శక్తి లభిస్తుంది. ఆ శక్తి ద్వారా సఫలత లభిస్తుంది. అందువలన ఈ రెండు విషయాలపై ధ్యాస ఉంచుకోవాలి. మీ జడ చిత్రాలకు మహిమ ఉంది కదా - దేవీలు ఒక్క దృష్టి ద్వారా అసురులను సంహరిస్తారు. అదేవిధంగా ఒక్క సెకనులో ఏ ఆసురీ సంస్కారాన్నైనా సంహరించే సంహారమూర్తి అవ్వాలి. ఇప్పుడు ఒక విషయం గమనించాలి ఏమిటంటే ఎక్కడ సంహారం చేయాలో అక్కడ రచన రచించకూడదు మరియు ఎక్కడ రచన రచించాలో అక్కడ సంహారం చేయకూడదు. ఎక్కడ మాస్టర్ బ్రహ్మ అవ్వాలో అక్కడ మాస్టర్ శంకరునిగా కాకూడదు. ఈ జ్ఞానం బుద్ధిలో ఉండాలి. అక్కడక్కడ మాస్టర్ బ్రహ్మా అవ్వాలి మరలా అక్కడక్కడ మాస్టర్ శంకరునిగా అవ్వాలి. ఒకవేళ రచనకి బదులు వినాశనం చేసినా తప్పే మరియు వినాశనానికి బదులు రచన చేసిన తప్పే. కథ విన్నారు కదా. శంకరుడు వ్యతిరేక రచన రచిస్తే పురుగులు పుట్టాయని. కనుక ఇక్కడ కూడా సంహరించడానికి బదులు వ్యతిరేక రచన చేస్తే వ్యర్ధసంకల్పాల పురుగులు పుడతాయి. ఇతరులని స్వయాన్ని కాటు వేస్తే రచన రచించకూడదు. ఇలాంటి రచన రచించడంలో జాగ్రత్తగా ఉండాలి. ఏ సమయంలో ఏ కర్తవ్యం అవసరమో ఆ సమయంలో ఆ కర్తవ్యం చేయాలి. సమయం గడిచిపోతే మరలా సంపూర్ణంగా కాలేరు. కనుక ఈ గ్రూప్ చాలా త్వరత్వరగా ఎగ్రిమెంట్ తర్వాత నిశ్చితార్ధం చేసుకోవాలి. నిశ్చితార్ధం అంటే సేవాకేంద్రంలో సేవలో నిమగ్నం అవ్వటం. ఇక మూడవది సంపూర్ణ సమారోహం అంటే సేవలో సఫలత రావటం. ఈ మూడు సమారోహాలు త్వరగా చేసుకుని చూపించాలి. చిన్న వారు చాలా వేగంగా వెళ్ళగలరు. గారాభమైనవారు, ప్రియమైనవారు అంటే చిన్నవారే కదా! ధైర్యం ఉంది కదా. ధైర్యంతో పాటు ఉల్లాసం కూడా ఉంచుకోవాలి. ఎప్పుడూ ఓడిపోకూడదు. మీరు హారమై బాబా మెడలో ఉండాలి. అప్పుడు ఇక ఎప్పుడు ఓడిపోరు. ఓడిపోయే సమయంలో జ్ఞాపకం పెట్టుకోండి - మేమే ఓడిపోయేవాళ్ళం కాదు, మేము బాప్‌దాదా యొక్క కంఠహారం అని. చిన్న చిన్న కోమల ఆకులని పక్షులు కూడా ఎక్కువ తింటాయి. ఎందుకంటే కోమలంగా ఉంటాయి కనుక తినడంలో ఆనందం వస్తుంది. అందువలన జాగ్రత్తగా ఉండాలి. మీరు ఒకరికి అర్పణ అయిపోయారు ఇక ఎవరికీ అర్పణ అవ్వాలి అనే సంకల్పం కూడా ఉండకూడదు. సంకల్పం కూడా చాలా మోసం చేస్తుంది. చాలా ప్రియమైన పిల్లలను ఏమి చేస్తారు? దిష్టి తగలకుండా నల్లబొట్టు పెడతారు. అలాగే ఈ గ్రూప్‌కి


Created by Universal Document Converter

కూడా తిలకం పెట్టాలి. ఎవరి దృష్టి పడకూడదు. తిలకం యొక్క అర్థం తెలుసు. ఎలా అయితే తిలకాన్ని మస్తకంలో పెట్టుకుంటారో అలాగే ఏవైతే విషయాలు విన్నారో వాటి స్థితిలో స్థితులై ఉండాలి అందుకే ఈ తిలకం. ఈ అన్ని విషయాలలో స్థితులయినప్పుడే రాజ్యతిలకం లభిస్తుంది. ఏమి స్థితి ఉండాలో తెలుసు కదా! ఈ గ్రూప్ సదా ఈ స్లోగన్ స్మృతి ఉంచుకోవాలి "సఫలత మా జన్మ సిద్ధ అధికారం". అసఫలత లేదు. సఫలతనే అలంకరించాలి. నయనాలలో, ముఖంలో, మస్తకం ద్వారా కూడా సఫలతా స్వరూపం కనిపించాలి. సంకల్పంలో కూడా సఫలత, ప్రతి కార్యంలోనూ సఫలత. సఫలతయే జన్మ సిద్ధ అధికారం. ఇది ఈ గ్రూప్ యొక్క స్లోగన్. బట్టీలో ఉండటం ద్వారా అన్నీ మారిపోతాయి.